శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## సింహవాహనంపైన కామాక్షితాయి



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కొలువైవున్న శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు సింహవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారికి సింహవానం అత్యంత ప్రీతి పాత్రమైనది. అమ్మవారు సింహవాహనంపైన రాక్షసులను సంహరించింది. సింహవాహనం రౌద్రానికి ప్రతీక ఈ అలంకారంలో అమ్మవారు గ్రామోత్సవంలో పర్యటిస్తే గ్రామంలోని దుష్టశక్తులన్ని పారిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. సింహవాహనంలో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించా రు. గ్రామో త్సవంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పరవశించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కందికట్టు శివకుమార్, కందికట్టు సుబ్బారావు, కందికట్టు వెంకటరమణయ్య, కందికట్టు కామేశ్వరరావు వ్యవహారించారు. ఉదయం తిరుచా ఉత్సవం



అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఉభయక్త లుగా కీర్తి శేషులు శ్రీశైలం రామమూర్తి కుమారులు వ్యవహారించారు. కార్యక్రమాలను ట్రస్టు బోర్డు చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒదబ్బుగుంట వెంకటేశ్వర్లు ట్రస్టుబోర్డు మెంబర్లు తిరువాయి పాటినందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, ఆమూలరు విమల ,గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షించారు,

**నేడు హంసవాహనోత్సవం** కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం హంసవాహనోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తు_న భక్తులు వచ్చి అమ్మవారిని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు పిలుపునిచ్చారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



నెల్లూరు, మే14, ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న శ్రీ యాదగిరి లక్ష్మీనరసిం హస్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి అభిషేకం, ఆకుపూజ, వడమాల కార్యక్రమాలు వేదపండితుల అప్పలాచార్యులు ,కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉభయకర్తలుగా రుద్రకోట శ్రీనివాసులు, రాజేశ్వరి కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమి రెడ్డి సురేంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి గిరికృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లూరు దినేష్‌కుమార్, నెట్టం రఘురామయ్య, మల్లికార్జునరెడ్డి, రాపురు అంజయ్య ,మడపాకల జయమ్మ, సుంకర మస్తానమ్మ, వినుకోట ప్రసన్న లక్ష్మీ, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



అనంతసాగరం, మే14ప్రభాతవార్త: మండలంలోని ఉప్పలపాడులో ని రామాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైసిపి సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వైసిపి నాయకులు , కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్థంభ ప్రతిష్టాపన

చేజర్ల, మే14ప్రభాతవార్త: మండలంలోని మడపల్లిలో కోదండరామస్వామి ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామస్తులంతా కలసి గత నాలుగురోజులుగా కుంభాభిషేకం, ధ్వజస్థంభ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచకలశస్నపన , కుంభదేవార్చనలు, ప్రాతఃకాల హోమాలు, గర్త వ్యాసవం, మంత్రస్థాపనలు , ధ్వజస్థంభస్థాపనలు, భిగింపు కార్యక్రమాలు జరిగాయి. కళారూపణలు, గోవుదర్శణ, కన్య ,ధాన్య దర్శనములు , పూర్ణాహుతి, కుంభాభిషేకం, బలిహరణ, మంగళహారతి, ఆశీర్వచనములు , తీర్థప్రసాద వినియోగాలు , అన్నసంతర్పణలు, కంకణవిసర్జనలు జరిగాయి . వాకా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో స్వామి, అమ్మవార్ల కళ్యాణ కార్యక్రమానికి హాజరై స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా హనుమాన్‌జయంతి వేడుకలు



చేజర్ల, మే14ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం హనుమాన్‌జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నాగులవెలటూరు గ్రామ అభివృద్ధి ప్రధాత వేలూరు కేశవచౌదరి ఆయన సతీమణి రేవతి ల ఆధ్వర్యంలో రెండురోజులుగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం నుంచి గ్రామంలో పూజలు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకుపూజ, వడమాల కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహానికి గజమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రంగురంగుల విద్యుద్దీప కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన పూజల్లో గ్రామంలోని మహిళలతోపాటు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .స్వామివారికి పూజాకార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలనుపంపిణీ చేశారు. సాయంత్రం కోలాటం, పండరిభజనలు , పాటకచేరీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని యువత కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు కార్యక్రమ నిర్వాహకులైన కేశవచౌదరి, రేవతి దంపతులను ఘనంగా సత్కరించారు. చేజర్ల, బోడిపాడు, మడపల్లి, బొగ్గలవారికండ్రిక, పలు గ్రామాల్లో ఆంజనేయస్వామి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు .బొగ్గులవారికండ్రికలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. పల్లె పల్లెలోను గతంలోకి భిన్నంగా హనుమాన్‌జయంతి వేడుకలను, సాంస్కృతిక కార్యక్రమాలను, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## జై హనుమాన్ నామ స్మరణతో మారు మ్రోగిన ఆ రామ మారుతి నిలయం



**కలువాయి మే 14 ప్రభాతవార్త** జై హనుమాన్.... జైజై హనుమాన్..... అంటు శ్రీ ఆరామ మారుతి నిలయం నందు హనుమాన్ సంకీర్తనతో భక్తులు భక్తి శ్రద్దలతో స్వామి వారికి పూజలు నిర్వహించారు. మండలంలోని కుల్లూరు గ్రామంలో శ్రీ ఆరామమారుతి నిలయం నందు ఆదివారం హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను అంగరంగ వైభవంగా నిర వ్రహించారు. ముందుగా వేకోజామున సుప్రభాత సేవతో ప్రారంభమై స్వామి వారికి పంచామృతాభిషేకం, అదే విదంగా స్వామి వారి మూల విరాట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆకుపూజ, సహస్రనామార్చన కార్యక్రమాన్ని మాదాస్ యజ్ఞపవన్ అపర్ణ, శివాలి, లు ధర్మకర్తగా వ్యవహారించారు. మధ్యాహ్నం తీర్ధ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా సాయింత్రం స్వామి వారికి వడమాలతో సహస్రనామార్చన నిర్వహించారు. డాక్టర్ కనకాల వెంకటేష్ డాక్టర్ శిల్పా, శ్రీరాఘులు సహకారంతో భక్తులకు పండ్లు పలహారాలు పంపిణి చేశారు. స్వామి వారికి దూర ప్రాంతాల నుండి భక్తులు దర్శనార్ధం ముక్కోలు తీర్చుకున్నారు. మాజీ ఎంఎల్‌సి మాదాస్ గంగాదరం గ్రామ దత్తత స్వీకరిణి నళిని గంగాదరం ఆద్వర్యంలో హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాయింత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి బల్లి చక్రవర్తి, పెంచల కోన దేవస్ధానం ఇఒ జనార్ధన్‌రెడ్డి, చేజర్ల జడ్ పిటిసి పీర్ల పార్ధసారది, ప్రముఖ కాంట్రాక్టర్ సంజీ వరావు, మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజ లు, కుల్లూరు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

## 18 కేజిల గంజాయి పట్టివేత...ఏడుగురు అరెస్ట్




**కావలి, మే 14 ప్రభాతవార్త** అక్రమంగా, చట్టవ్యతిరేకంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్న ముఠాను కావలి డివిజన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద వున్న 18 కేజిల తూకం కలిగిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఏడు మందిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయి ప్యాకెట్లతో అరెస్ట్ చేసిన ఏడు మందిని చూపిస్తూ కావలి డిఎస్పీ వెంకట రమణ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో కలిగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సాంబశివరావు ఆధ్వర్యంలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి, సిబ్బందితో గంజాయి ముఠాపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. రామానుజాపురం గ్రామంలో ఒకరిని పట్టుకొని విచారించగా ఈ అక్రమ గంజాయి వ్యాపారం బట్టబయలైందన్నారు. రామానుజాపురం, వల్లేటివారిపాళెం మండలంలోని అత్తింటివారిపాళెం గ్రామంలో వీరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. సీలేరుకు చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేశారన్నారు. కత్తుల కిషోర్ గంజాయిని కొనుగోలు చేసి అమ్ముతున్నారన్నారు. వీరిద్దరు పరారులో వున్నారన్నారు. కొండాపురం మండలం రామానుజాపురం గ్రామానికి చెందిన కొరివి మస్తాన్, కొమ్మి గ్రామానికి చెందిన ఎస్.కె.షమీల్ అహ్మద్, అత్తింటివారిపాళెంకు చెందిన కారంశెట్టి సుధాకర్, లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామానికి చెందిన షేక్ ఇంతియాజ్, అదే గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌సాహెబ్, కావలి పట్టణం వైకుంఠపురంకు చెందిన కాకి దేనియేల్, లింగసముద్రం మండలం తాతా హోటల్ గ్రామానికి చెందిన గురునాధం గంగమ్మ ఏడు మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ 18 కేజిల గంజాయి విలువ 54 వేల రూపాయల వుంటుందని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు.

## వైభవంగా అంకమ్మ తల్లి గ్రామోత్సవం



చేజర్ల, మే14ప్రభాతవార్త: చేజర్ల మం డలం నడిగడ్డ అగ్రహారంలో అంకమ్మ తల్లి గ్రామోత్సవం ఆదివారం తెల్లవా రుజామున ఘనంగా జరిగింది. గత రెండురోజులుగా గ్రామంలో అమ్మవారికి పూజాదికార్యక్రమలాను నిర్వహించారు. గ్రామస్తులంతా కలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కొలుపు నిర్వహించారు. బంధుమిత్రులతో కలసి గ్రామస్తులంతా వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తప్పెట్లు, బాణాసంచా మోతల మధ్య అమ్మవారి గ్రామోత్సవం జరి గింది. అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి గ్రామంలోని అన్ని వీధుల్లో ఉత్సవం నిర్వహించారు . గ్రామస్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించి నైవేథ్యాలను సమర్పించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వైభవంగా వసంతోత్సవం



కోవూరు మే 14 ప్రభాతవార్త కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ భద్రావతి సమేత బావనాబుశ్వర దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వసంతోత్సవ కార్యక్రమాన్ని సంప్రాదయబద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ పూజా కార యక్రమంలో కోవూరు ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, రైల్యే బోర్డు సభ్యులు మారంరెడ్డి రామకృష్ణారెడ్డి, వివేకానంద యువజన సంఘం అద్యక్షులు మారంరెడ్డి వంశీదర్‌రెడ్డి, మారంరెడ్డి విక్రమ్‌రెడ్డి, యరటపల్లి మీరారెడ్డి ఈ ప్రత్యేక పూజలో పాల్గోన్నారు. వీరికి ఆలయ కమీటి ఆలయం మర్యాదలతో స్వాగతించారు.

## వైభవంగా కలిశ ఊరేగింపు



కోవూరు, మే 14 ప్రభాతవార్త : హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి విశ్వక్సేన ఆరాధనం , పుణ్యాహవచనం, పంచ గవ్యారాధన కార్యక్రమాలను ఆలయ ప్రధాన రుత్వికులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి పూర్ణావతి కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. అనంతరం స్వామివారి విగ్రహానికి భక్తులచే ప్రత్యేకంగా పాలాభిషేకం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కలిశ ఊరేగింపు కార్యక్రమాలను అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య, స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## బొల్లినేని చేపట్టిన సంఘీభావయాత్రను జయప్రదం చేయండి

కలిగిరి, మే14, ప్రభాతవార్త; ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరులో బొల్లినేని వెంకట రామారావు సోమవారం చేపట్టే సంఘీబావ యాత్రకు నియోజక వర్గంలోని టిడిపి కుటుంబసబ్యులందరూ పాల్గొని లోకేష్‌బాబుకు సంఘీబావం తెలపాలని కలిగిరి మండడల తెలుగుదేశంపార్టీ నాయకులు ఓప్రకటనలో తెలిపారు. తెలుగుదేశంపార్టీ యువకిషోరం, టిడిపిపార్టీ జాతీయ కార్యదర్శిఐన నారాలోకేష్ బాబు చేపట్టిన పాద యాత్ర దిగ్విజయంగా 100 రోజులు పూర్తిచేసుకొని 125రోజులు కావస్తుంది. ఈసందర్బంగా తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావుసోమవారం సాయంత్రం 4గంటలనుండి 6గంటలవరకు సంఘీబావ యాత్ర చేపట్టనున్నారన్నారు. సాయంత్రం 4గంటలకు వింజమూరు శ్రీ శన్నకేశవస్వామి ఆలయంనుండి బయలు దేరి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంవరకు యాత్ర కొనసాగుతుందన్నారు. అనంతరం సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసందర్బంగా తెలుగుదేశం కుటుంబసబ్యు లందరూ యాత్రలో పాల్గొని యువకిషోరమైన లోకేష్ బాబుకు సంఘీబావం తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## కావలి విష్ణాలయంలో శ్రీ హనుమత్ జయంతి మహోత్సవాలు

**కావలి, మే 14 ప్రభాతవార్త** కావలి పట్టణంలో శ్రీ లక్ష్మీకాంత ఆలయం (విష్ణాలయం) ఆవరణలో వేంచేసివున్న ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఆదివారం విశేష పూజలు, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు నారాయణం రామాచార్యులు మాట్లాడారు. 14వ తేది నుండి 16వ తేది వరకు స్వామి వారికి ప్రతినిత్యం విశేష స్నపన, లక్షార్చన, సింధూరార్చన, నాగవళీదళార్చన, విశేష పూజలతో పాటు పూలంగిసేవ, పండితోపాన్యాసం, హనుమాన్ చాలీసా పారాయణ, నాదస్వర కచ్చేరిలతో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు పాల్గొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## మరో ఇద్దరు అధికారులు సస్పెండ్

కలువాయి మే 14 ప్రభాతవార్త కలువాయి మండలంలోని చవటపల్లి రిజర్వాయర్ భూసేకరణలో అవకతవకలపై మరో ఇద్దరు రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేస్తు జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ ఉత్తర్వులు జారీ చేశారు. చవటపల్లి గ్రామంలో గతంలో ఆర్ఐగా పనిచేసిన నవీన్‌కుమార్, ప్రస్తుత విఆర్ఒ జై రామయ్య, సస్పెండ్ అయ్యారు. చవటపల్లి రిజర్వాయర్ భూసేకరణలో జరుగుతున్న అవకతవకల పరిశీలనలో తీవ్రస్ధాయిలో జిల్లా అధికారులు సమీకరణలు చేపడుతుండగా మండల రెవిన్యూ యంత్రాంగం మరో సారి ఉలిక్కి పడింది.

## కావలికి వచ్చిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

**కావలి, మే 14 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదివారం మఫ్టీలో కావలి పోలీస్ కమాండెంట్ కార్యాలయ అతిధి గృహానికి వచ్చారు. దాదాపు గంట పాటు పోలీస్ అధికారులతో ముచ్చటించారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, రూరల్ సిఐ రాజేష్ తదితరులు జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అయితే జిల్లా ఎస్పీ రాక, అధికారులతో చర్చించిన విషయాలు బయటకు పొక్కకపోవడం గమనార్హం.

## శ్రీ హనుమాన్ జయంతిసందర్బంగా అన్నదానం

కలిగిరి, మే14, ప్రభాతవార్త; శ్రీ హనుమాన్ జయంతిని కలిగిరి మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అనేక ప్రాంతా లలోఆంజనేయ స్వామి ఆలయాలవద్ద బక్తులు పెద్దసంక్యలో చేరి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అంజన్న అండ ఉంటే ఏఇబ్బందులు దరి చేరవనే నమ్మకంతో ప్రజలు బక్తులు ప్రత్యేక పూజలు జరిపించారు. కలిగిరిలోని పోలీస్ స్టేషన్లో వెలసి ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలోయస్ఐ సూర్య ప్రకాష్‌రెడ్డి ఆద్వర్యంలో స్తామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కలిగిరి తిప్పవద్ద వెలసి ఉన్న ఆంజనేయ స్వామి, కలిగిరి మండల కార్యాలయంవద్ద ఆంజనేయ స్వామి విగ్రహాలవద్ద బక్తులు పెద్దసంక్యలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలునిర్వహించారు. కమ్మవారిపాళెం, శిద్దనకొండూరు, కుమ్మరకొండూరు తదితర గ్రామాలలూ అంజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## బోగోలులో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు



**బిట్రగుంట, మే 14 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో ఆదివారం ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోగోలులోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజ వీధిలో వున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో హనుమంతునికి ఆకుపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వనాథరావుపేటలోని రైల్వే ట్రాఫిక్ మందిరంలో, లోకో రామమందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బోగోలు-ఉలవపాళ్ళ మధ్య వేంచేసి వున్న దక్షిణాముఖ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు స్వామి వారి ఊరేగింపు కూడా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జర్నలిస్టు యూనియన్‌లో ఉదయగిరికి స్థానం దక్కడం హర్షనీయం



**ఉదయగిరి మే 14 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎలక్ట్రానిక్ మీడియాలో జర్నలిస్టుగా పని చేస్తున్న కంభంపాటి వెంకటేశ్వర్లును ఎపియుడబ్ల్యూజె యూనియన్ కార్యవర్గంలో జిల్లా ట్రెజరర్‌గా ఎన్నుకోవడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా మీడియా రంగంలో పనిచేస్తు తనకంటు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని సమాజంలోని వైఫల్యాలపైన తనదైన శైలిలో గళమెత్తుతు ప్రజలను చైతన్య వంతులుగా చేస్తు సామాజిక బాద్యత కలిగిన ఒ జర్నలిస్టుగా యూనియన్ కార్యవర్గంలో హోదా దక్కడం ఆయనకు దక్కిన గౌరవంగా పలువురు అభినందించారు.మే 13 వ తేదిన నెల్లూరులో జరిగిన ఎపియుడబ్ల్యూజె యూనియన్ కార ్యవర్గ సమావేశంలో కంభం పాటి వెంకటేశ్వర్లును ట్రెజరర్‌గా ఎన్నుకోవడంపై సహచర జర్నలిస్టులుగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదరణ కేంద్రానికి కాంద్ర సతీష్ సేవలు ప్రశంసనీయం



**బిట్రగుంట, మే 14 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరంకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కాంద్ర సతీష్‌నాయుడు ముంగమూరు ఆదరణ కేంద్రానికి ప్రతి నెల 15 వేల రూపాయలు నిత్యావసర వస్తువులు వితరణ చేయడం ప్రశంసనీయమని కావలి లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి క్రమంతప్పకుండా తన దాతృత్వాన్ని చాటుకోవడం గొప్ప విషయమన్నారు. సతీష్‌నాయుడు చేసే సేవల్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రిరావు, రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి వంశీకి రూ.10 వేలు చేయూత



**కావలి రూరల్, మే 14 ప్రభాతవార్త** కావలి అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థి చెంతోటి వంశీ ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో 1000కి 953 మార్కులు సాధించడంతో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు 10 వేల రూపాయలు అందజేశారు. ఈ నగదును మాలేపాటి చేతుల మీదుగా విద్యార్థి వంశీకి అందజేశారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చెంతోటి వంశీ రాబోవు రోజుల్లో ఇంకా అత్యుత్తమ మార్కులు సాధించి కావలి పట్టణానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వంశీని ఆశీర్వదించారు. మా కుమారుడు వంశీని గుర్తించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాలేపాటి సుబ్బానాయుడుకి, జ్యోతిబాబురావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ది సదరన్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మాతృ దినోత్సవం



**కావలి రూరల్, మే 14 ప్రభాతవార్త** అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా ఆదివారం కావలి పట్టణం కచ్చేరిమిట్టలోని ది సదరన్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో మాతృ దినోత్సవ వేడుకలు చర్చి స్త్రీల సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తల్లుల ప్రత్యేక భక్తి గీతాలు సభికులను అలరించాయి. అనంతరం సంఘ కమిటీ వారు 50 మంది సంఘ తల్లులను దుశ్శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో చర్చి కార్యదర్శి ఎస్.సంజయ్, సంఘ పాస్టర్ రెవ.పి.సమూయేలు, వరప్రసాద్, కమిటీ సభ్యులు, స్త్రీల సమాజం, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## నూరుబాషా దూదేకుల కులస్తుల పెళ్లికి రూ.18 వేలు ఆర్థిక సాయం



**కావలి రూరల్, మే 14 ప్రభాతవార్త** కావలి పట్టణం సంకులవారితోటకు చెందిన నిరుపేద నూర్‌బాషా కులస్తులు షేక్ ఖాదర్‌బాషా, బీబీజాన్‌ల మూడవ కుమార్తె పెళ్లి సందర్భంగా ఆదివారం ఎన్ఆర్ఐల ఆర్థిక సహకారంతో 18 వేల రూపాయల నగదును అందజేశారు. రాష్ట్ర నూర్‌బాషా దూదేకుల సంఘం అధ్యక్షులు ఎస్.ఎస్.బాజీ ఆధ్వర్యంలో కావలి దూదేకుల సంఘం సహకారంతో ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా పెళ్ళి కుమార్తె తల్లిదండ్రులు ఖాదర్‌బాషా, బీబీజాన్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా దూదేకుల సంఘం కావలి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.చాంద్‌బాషా, పట్టణ అధ్యక్షులు ఎస్.కె.ఖలీల్, మహిళా అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ, సభ్యులు నెల్లూరు మస్తాన్, బాషా, బాదుల్లా, రఫి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూలులో ప్రవేశానికి ధరఖాస్తు

**వలేటివారిపాలెం మే 14 ప్రభాతవార్త** చుండి మోడల్‌స్కూలులో 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవాలని ప్రిన్సిపల్ పి.శ్రీవెంకటేశ్వరన్ తెలిపారు.5వ తరగతి పాసై ఉండాలని, 1.9.2011 నుంచి31.8.2023మద్య జన్మించినవారు అర్హులన్నారు.నిర్ణీత ఫీజు చెల్లించిన రశీదుతోపాటు ఆన్‌లైన్‌లో ధరఖాస్తుచేసి హార్డుకాపీలను అందించాల్సి ఉందన్నారు.ధరఖాస్తుదారులుకు జూన్ 11న వ్రాత పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

## కొండసముద్రంకు రూ.50వేలు ప్రోత్సాహకం

**వలేటివారిపాలెం మే 7 ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలంలోని కొండసముద్రం గ్రామపంచాయతీ ఈ ఏడాది (జీపీడీపీ) గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించడంలో ప్రత్యేకతను సంతరించుకొంది.ప్రభుత్వ నిబందనల మేరకు సుస్థిర లక్ష్యాలుతో నిధుల వినియోగంలో 2023-24లో మండలంలోనే ప్రధమస్థానం దక్కింది. ఇందుకు గానూ రూ.50వేల నగదు బహుమతి ప్రోత్సాహకంగా అందించారు.ఈ మేరకు జనరల్ పండ్‌లో క్రిడెట్ చేశారు. లభించింది.ఈ సందర ్భంగా సర ్పంచ్ మన్నం వెంగమ్మరమేష్ మా ట్లాడుతూ సంబందిత పదవి చేపట్టడము గొప్పకాదని,ఆపదవికి వన్నెతేవడం ముఖ్యమని ఆమె వివరించారు.బాధ్యతాయుతంగా పనిచేస్తే ప్రజా మన్ననలు తప్పక లభిస్తాయన్న ప్రియతమ నేత శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి అభిప్రాయం మేరకు పనిచేస్తునట్లు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా తాగునీరు,సాగునీరు,పారిశుధ్యం,వీధిలైట్లు, విద్యవైద్య తదితర అంశాలలో ప్రజలకు దగ్గరవుతున్నట్లు ఆమె వివరించారు.

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 14ప్రభాతవార్త :** ఈ వేసవి సెలవుల్లో పిల్లలకు సంబంధించి విజ్ఞానాన్ని మరింత మెరుగు పరచేందుకు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ సురేంద్ర అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు , డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతివిద్యార్థి ఈ శిబిరాలను తమకు అవసరమయ్యే రీతిలో మలుచుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్‌లు పి. రంగారెడ్డి, వై.సురేష్, డి.సుధాకర్‌లు పిల్లలకు పలువిషయాలపై అవగాహన కల్పించారు.

## నేడు ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా సోమవారం ఉదయం కోవూరు పంచాయతీ పరిధిలోని ఇంద్రలోక్ అవెన్యూలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పర్యటించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా అన్నదానం



కోవూరు, మే 14 ప్రభాతవార్త : కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా అభిషేకం, నాగవల్లి పత్రాలతో పూజలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా కోవూరులోని శాంతినగర్‌కు చెందిన వేమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, జయప్రకాష్ స్వామి, తదితరులు ఉన్నారు.

## అంబరాన్నంటిన మాలేపాటి జన్మదిన వేడుకలు



**కావలి, మే 14 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం కావలిలో టిడిపి శ్రేణుల మధ్య అంబరాన్నంటాయి. ఒక్కసారిగా టిడిపిలో నూతనోత్సాహం వెల్లివిరిసేలా టిడిపి నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా మాలేపాటి జన్మదిన వేడుకల్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రత్యేకతను చాటిచెప్పారు. కావలి టిడిపి కార్యాలయం నుంచి మాలేపాటితో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనగా ట్రంకురోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వచ్చారు.ఎన్టీఆర్ విగ్రహానికి మాలేపాటి, టిడిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. మాలేపాటి, బీద రవిచంద్రల నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్దఎత్తున కేకలు వేశారు. అనంతరం కావలి టిడిపి పార్టీ కార్యాలయంలో మాలేపాటి వయసుకు తగ్గట్టుగా భారీ కేక్‌ను రూపొందించి ఆయన చేత కట్ చేయించారు. అందరికి కేక్‌ను మాలేపాటి తినిపించారు. మలేపాటి నాయకత్వం వర్ధిల్లాలంటూ టిడిపి శ్రేణులు చేసిన కరతాళధ్వనులతో ఆ ప్రాంతం మారుమోగింది. ఒక్కసారిగా అందరు మాలేపాటి నిండు నూరేళ్లతో, సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వెలుగొందాలని ఆశీసులు అందజేశారు. గజమాలలతో, పూలమాలలతో, దుశ్శాలువాలతో మాలేపాటిని పెద్దఎత్తున సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన స్వీయ నిధులతో ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను రాజకీయాల్లో ఈ స్థాయికి రావడానికి మహానుభావుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కారణమన్నారు.ఆ తర్వాత టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సారధ్యంలో నడవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. బీద రవిచంద్ర, మాలేపాటి అనే పేర్లు మాత్రమే వేరు అన్నారు. మా ఇద్దరు మనసులు ఒకటేనన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడటం తధ్యమన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపి బావుటాను ఎగురవేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు బీద గిరిధర్, ఏగూరి చంద్రశేఖర్, అన్నపూర్ణ శ్రీను, ఉప్పుటూరి బాలగురుస్వామి, కోట రమేష్, మాలేపాటి నాగేశ్వరరావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, దేవకుమార్ మాదిగ, గొట్టిపాటి రాము, కటకం రాము, పోతుగంటి శ్రీకాంత్, మంచాల ప్రసాద్,కాకుమాని మాల్యాద్రినాయుడు, షేక్ మస్తాన్, ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, సోమయ్యగారి రమణ,కావలి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు తరలివచ్చి పాల్గొన్నారు. కావలి పట్టణంలో మాలేపాటి జన్మదిన వేడుకల ఫ్లెక్స్‌లు ముంచెత్తాయి.

## యర్రబల్లిపాలెంలో ఉచిత వైద్యశిబిరం




**వింజమూరు,మే14ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీపరిధిలోని యర్రబల్లిపాళెంలో ఆదివారం కాకర్లచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవిని ఆరోగ్యరథం ద్వారా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రవికుమార్ రోగులను పరిక్షించి మందులను ఉచితంగా అందజేశారు. ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలు ఈప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగడపతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 9వరోజు సంజీవిని ఆరోగ్యరథం వైద్యబృందం 110 రోగులను పరిక్షించి వారికి మందులను అందజేశారు. వారిలో 64మందికి కంటిపరిక్షలు నిర్వహించారు. వారిలో అవసరమైన వారికి శస్త్రచికిత్స ఏర్పాటు చేస్తున్నామని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది కాలేషాబేగం, అజిత్, కె.పవన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో నేడు ర్యాలీ

**వింజమూరు,మే14ప్రభాతవార్త:** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 1000కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక చెన్నకేశవస్వామి ఆలయం నుండి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో పాద యాత్ర చేపడతామని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ చెంచలబాబు యాదవ్‌లు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమానికి విజయవంతం చేసేందుకు మండల నాయకులు, కార్యకర్తలు , మండల , గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు , అనుబంధసంఘాల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## చుంచులూరులో హనుమాన్ జయంతి వేడుకలు



మర్రిపాడు,మే14ప్రభాతవార్త: మండలంలోని చుంచులూరులోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం వద్ద నుమాన్ జయంతి వేడుకలను కంటే వెంకటేశ్వర్లు-శోభారాణి (శోభాద్రసెస్ నెల్లూరు)ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి వివిధరకాల అభిషేకాలు, , అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈకార ్యక్రమంలో చుంచులూరు తదితర గ్రామాల ప్రజలుతరలివచ్చి స్వామివారికి పూజలు నిర్వహించి ప్రసాదాలను స్వీకరించారు.

## తోపుడు బండి అందజేసిన ఇంటూరి నాగేశ్వరరావు




గుడ్లూరు,మే14,ప్రభాతవార్తగుడ్లూరు మండలం మోచర్ల పంచాయతీలోని తెట్టు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త షేక్.ఖాజారహంతుల్లాకు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం తోపుడు బండి అందజేశారు.చిరువ్యాపారం చేసుకుంటున్న తనకు తోపుడుబండి ఎంతో అసరాగా నిలుస్తుందన్న షేక్.ఖాజారహింతుల్లా తనకు సాయం చేసిన నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెట్టు గ్రామపార్టీ నాయకులు షేక్.పెదబాబు, రహంతు ల్లా,మా బాషా,సున్నా,షరీఫ్,సుల్తాన్‌భాషా,మజహీర్,వెంకటేశ్వర్లు,కందుకూరు పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షుడు సలాం ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటూరి రాజేష్ జన్మదిన వేడుకలు



కందుకూరు,మే14,ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ జన్మదిన వేడుకలు ఆదివారం పామూరు రోడ్డులోని వారి కార్యాలయంలో అశేష అభిమానులు,కార్యకర్తలు నడుమ అంగరంగవైభవంగా జరిగింది.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చారు.పట్టణ నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు,సీనియర్ నాయకులు,అభిమానులు కేక్ కట్‌చేసి అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా మహిళా కార్యకర్తలకు చీరలు పంచి వారి ఆశీస్సులు పొందారు.అనంతరం కోవూరు రోడ్డులోని మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్‌చేసి,పండ్లు పంపిణీ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటూరి రాజేష్ సోదరుడు రమేష్,టిపిని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో కదంతొక్కిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర



**కావలి, మే 14 ప్రభాతవార్త** శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర కావలిని పెద్దగా ఆకట్టుకుంది. ఆదివారం సాయంత్రం జాతీయ రహదారిపై వందలాది మంది కాషాయ జెండాలతో చేపట్టిన బైక్ ర్యాలీ కావలిని ఆకర్షించింది. వందలాది మంది కాషాయ జెండాలను చేతబూని జై హనుమాన్ అంటూ కదం తొక్కారు. బజరంగదళ్, విశ్వహిందూ పరిషత్ కావలి నగర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కావలి ఉత్తర శివార్లలోని మద్దూరుపాడు ఆంజనేయస్వామి గుడి నుంచి ఈ మహాబైక్ ర్యాలీ ప్రదర్శన సాగింది. బాణాసంచా శబ్దాల మధ్య జై వీరహనుమాన్ అంటూ హిందువులు ఒక్కసారిగా చేసిన నినాదాలు దద్దరిల్లాయి. అక్కడి నుంచి కావలి ట్రంకురోడ్డు మీదుగా దక్షిణం వైపు వున్న ముసునూరు ఆంజనేయస్వామి గుడి వద్దకు ఈ ర్యాలీ సాగింది. ఈ మహార్యాలీలో విశ్వహిందూ పరిషత్,బజరంగదళ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. పట్టణంలోని వ్యాపారస్తులు కాషాయ జెండాలతో బైక్ ర్యాలీలో పాల్గొని ప్రత్యేకతను చాటిచ్పారు. పట్టణంలోని బంగారు, కుదవ, తదతర వ్యాపారస్తులు పాల్గొన్నారు. మహిళలు, హిందువులు తరలి వచ్చారు. దాదాపు వెయ్యి మోటార్‌బైక్‌లు పైచిలుకు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. వేలాది మంది కాషాయ జెండాలు పట్టుకొని శ్రీ వీరహనుమాన్ శోభాయాత్రలో పాల్గొనడంతో ఒక్కసారిగా కాషాయమయమైంది. విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ సంయుక్తంగా నిర్వహించిన శ్రీ వీరహనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ పెద్దఎత్తున విజయవంతమవడంతో చర్చనీయాంశమైంది.

## 19న కందుకూరులో దివ్యాంగుల క్యాంపు



**వలేటివారిపాలెం మే 14 ప్రభాతవార్త** దివ్యాంగులకు ఉపకరణములు అందించు నిమిత్తం ఈ నెల 19న కందుకూరు బాలుర హైస్కూలు నందు ఎసెస్‌మెంటు క్యాంపు నిర్వహిస్తున్నట్లు కందుకూరు ఎమ్మెల్యే ఎం. మహీధర్‌రెడ్డి తెలిపారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే పథకాలను ప్రతి దివ్యాంగునికి అందించాల్సిన బాధ్యత ఆయా సచివాలయాలపై ఉందని ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి అన్నారు. ఇందులో బాగంగా కందుకూ రులో జరిగే ఈ క్యాంపు ద్వారా ట్రైసైకళ్లు, వీల్‌ఛైర్స్, హియరింగు ఎయిడ్స్, చంకకర్రలు, క్యాలిపర్స్, బాటరీ ఆపరేటెడ్ ట్రైసైకళ్లు, వయోవృద్ధులకు కళ్లఅద్దాలు, చేతికర్రలు తదితర వస్తువులు ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు హాజరై దివ్యాంగులను పరీక్షించి వారికి అవసర మైన ఉపకరణములు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని దివా ్యం గులంతా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ప్రతి దివ్యాంగుడికి ఈ విషయము తెలియ పర చాలని అధికారులుకు ఆయన పోన్ ద్వారా తెలియపరిచారు. ప్రధానంగా సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెం ట్లు, వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. క్యాంపుకు హాజరైన వారికి ఉచితభోజనవసతి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## వైభవంగా హనుమత్ గాయత్రి హోమం



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో ప్రాత:కాల మునే స్వామివారికి శుప్రభాతం, పంచా మృ తస్తపన, సహస్ర నామార్చన, కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం హనుమత్ గాయత్రి హోమాన్ని రుత్వికులు శ్రీ కాంతాచార్యుల ఆధ్వర్యంలోభక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హనుమాన్ చాలీసా భక్తబృందం వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వామి వారికి 11 రకాల పండ్ల రసాలతో మహా అభిషేక కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా గ్రామోత్సవం



కోవూరు, మే 14 ప్రభాతవార్త : హనుమత్ జయంతి ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారు ఒంటె వాహనంపై భక్తులకు దర్శమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పూలంగి సేవ , పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ సందర్భంగా హనుమత్ జయంతి పర్వదినాన్ని పుస్కరించుకుని 3 సంవత్సరాల లోపు పిల్లలకు దాతల సహకారంతో ఆలయ అర్చకులు నాగరాజాచార్యులు ఉచితంగా అందజేశారు. స్వామివారి గర్భాలయాన్ని అత్యంత వైభవంగా పుష్పాలతో అలంకరించారు. అనంతరం స్వామివారు కన్నులపండువగా గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ పర్వదినం సందర్భంగా స్వామివారిని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, కోవూరు సీఐ కె. రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావులు సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## జగన్ పాలనలో బీసీలు హత్య గావించబడ్డారు

నెల్లూరు మే 14, ప్రభాతవార్త-వైద్యం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన నాలుగేళ్ల పాలనలో దాదాపు ఇరవైకి పైచిలుకు బీసీలు హత్య గావించబడ్డారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు బీసీసెల్ అధ్యక్షుడు కప్పిర.శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కప్పిర విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను చిత్రహింసలకు వైసీపీ నాయకులు గురి చేశారని విమర్శించాడు. బీసీల సమస్యలను పరిష్కరించి వారికి అభ్యున్నతికి పాటుపడతానని జగన్ పాదయాత్రలో చెప్పి బీసీల ఓట్లతో అందలాన్నెక్కిన జగన్, బీసీ కార్పొరేషన్ నిధులను సైతం పక్కదారి మళ్ళించి బీసీల అభివృద్ధి నిరోధకుడుగా తయారైయ్యాడన్నారు. బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు.రవీంద్ర ఆదేశాలతో ఈనెల 18 నుండి 22 వరకు జగన్ బీసీలను చేస్తున్న మోసాలను గ్రామ గ్రామాన తెలియచేస్తామని ఎండగడతామని ఆయన హెచ్చరించారు. మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ నోటిదూల మంత్రిగా ఉండి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని కప్పిర మండిపడ్డారు. అనిల్ బీసీల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టారని ఆయన విమర్శించాడు. గతంలో పొంగూరు.నారాయణ బీసీ భవన్‌ని శంఖుస్థాపన చేయడం జరిగిందని, అదే భవనాన్ని మరలా అనిల్ శంఖుస్థాపన చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దాని పక్కనే మరుగుదొడ్లు నిర్మించడమే కాకుండా సిగ్గు లేకుండా మరలా ఒకసారి అవకాశం ఇవ్వండనడం విచిత్రంగా ఉందన్నారు. నీకు చిత్తశుద్ధి ఉంటే నారాయణ, అజీజ్‌లు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కానివి ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసి నీ చిత్తశుద్ధిని నిరూపించుకోమని సవాల్ చేశారు. జగన్ చేసిన పెన్నా బ్యారేజీతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, రాజశేఖర్‌రెడ్డి బొమ్మ కోసం దానిని ప్రారంభించినట్లుందని ఏద్దేవా చేశారు. తొడలు కొట్టి ఫ్లయ్‌ఓవర్ అన్నావ్, సర్వేపల్లి కాలువ పనులన్నావ్‌ని వాటిని పూర్తి చేసిన పాపానపోలేదని ధ్వజమెత్తారు. ఆయనకి దోచుకోవడం దాచుకోవడంతోనే బాబాయ్ అబ్బాయ్‌లకి మధ్య తగాదాలన్నారు. నీ పరిస్థితి రాబోయే రోజుల్లో నువ్వు ఎక్కడ నుంచి అయితే మొదలెయ్యావో అక్కడే మరలా నీ ప్రస్థానం మొదలవుతుందన్నారు. బీసీలను మోసం చేసిన నువ్వు ఇక కనీసం కార్పొరేటర్ కూడా కాలేవని కప్పిర.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బీసీలంతా ఎకమై రానున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల.అనిల్, నెల్లూరు పార్లమెంటు బీసీసెల్ అధికార ప్రతినిధి ఉప్పు.భాస్కర్, బీసీసెల్ నగర అధ్యక్షుడు బాబుగౌడ్, బీసీసెల్ జిల్లా కార్యదర్శి గంధం.అంకయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి ఈదర.శ్రీనివాసులు, వెంకయ్యయాదవ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు



**కావలి, మే 14 ప్రభాతవార్త** కావలి పట్టణ ట్రంకురోడ్డు ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లో పాండురంగ స్వామి ఆలయంలో వేంచేసి వున్న శ్రీ అభయాంజనేయస్వామికి హనుమత్ జయంతి సందర్భంగా ఆదివారం ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి వడలతో పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంజనేయస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక హోమాలు,పూజలు



బుచ్చి మే 14 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని ముంబాయి రహదారిలోని శ్రీవేణుగోపాలస్వామి వారి సన్నిధిలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి వారికి హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేకాభిషేకా లు ,పూజలు నిర్వ హించారు. స్వామి వారి గ్రామో త్స వం కన్నులపండుగగా నిర్వహించారు .ప్రత్యే కంగా ఆలయంలో హోమం చేశారు. స్వామి వారికి వడ పూజ, ఆకుపూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దరి ్శంచుకొని తీర్ద ప్రసాదాలుస్వీకరించా రు. ఆలయంలో భజనలు చేశారు. కా ర్యక్రమాలను ఆలయ కమీటి నిర్వాహకులు ఇమ్మడిశెట్టి గోవిందయ్య పర్యవేక్షించారు.




## అమ్మ ఔన్నత్యాన్ని చాటిన గీతాలాపన



**నెల్లూరు మే 14, ప్రభాతవార్త-వైద్యం** మదర్స్‌డే సందర్భంగా సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న మన హాస్పిటల్‌లో జరిగిన మదర్స్‌డే ప్రత్యేక ఔన్నత్యాన్ని చాటింది. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విచ్చేసిన ఔత్సాహిక గాయనీగాయకులు ఆలపించిన అమ్మ పాటలు అందరిలో భావోద్వేగానికి గురిచేశాయి. అమ్మపై కమ్మని సినీ గీతాలాపనలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందచేశారు. ముఖ్య అతిధుల్లో ఒకరైన గాంధీదేశం షోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఆర్‌ఈర్.గాంధీనాగరాజన్ గాయనీగాయకులను అభినందించారు. వారికి చెక్కులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళను మాతృ భావనతో చూడగలిగితే మహాత్మాగాంధీ ఆశించిన సమాజం ఏర్పడుతుందన్నారు. అమ్మ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ బిఎస్.రాజు, చెన్నై హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నిర్వాహకుడు ఎస్వి.రమేష్‌బాబు, ఇర్ల.వెంకటరమణ, మన ఆసుపత్రి అధినేత డాక్టర్ ఎం.సుధాకర్, విన్నీ జ్యూట్ ఎంపోరియం అధినేత్రి కె.షీలారాణి, విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ అధికారి ఐఎస్.రావు, నవ నిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళూరి.రాము, కంటికట్టు.వేమయ్య, జయలక్ష్మి, ఎ.మల్లిఖార్జునరావు, ముత్త హర్‌బేగం, ఎం.ప్రవీణ్, దుర్గం.మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**సైదాపురం మే 14 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని పడమర వీధులో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్దానంలో ఆలయ కమీటి సభ్యులు,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శ్రీహనుమాను జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి సామూహిక కుంభాభిషేకం, పూలంగిసేవ సామూహిక నాగవల్లి దళార్చన వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వార్లను దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వింజమూరు, మే14ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీ, నడిమూరు, పాతూరు, బంగ్లాసెంటర్, మలపరాజువాగు సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిబికెఆర్ ఎస్టీకాలనీలో నూతలపాటి జయలక్ష్మి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నకేశవస్వామి ఆలయ అర్చకులు కోగంటి రంగనాథాచార్యులు హనుమాన్‌జయంతి విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ పిసిసి అధ్యక్షుడు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి , కాలనీవాసులు పాల్గొన్నారు.



**నెల్లూరు మే 14, ప్రభాతవార్త-వైద్యం** యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ని కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి మాజీ గ్రంధాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు సికందర్‌రెడ్డి

## కృష్ణపట్నం ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు



ముత్తుకూరు, మే14, ప్రభాతవార్త ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో బస్టాండ్ సెంటర్లో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ప్రతి మంగళవారం దాతల సహకారంతో అంజనేయస్వామి విగ్రహం వద్ద తీర్థప్రసాదాలు పంచిపెట్టడం ఆనవాయితీగా మారింది. ఆంజనేయస్వామి విగ్రహానికి రంగులు కూడా గ్రామస్తులే ఏర్పాటుచేయడం జరిగింది. రామనామం జపం చేపిస్తూ హనుమాన్ చాలీసాను పాటించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## సంఘీబావ యాత్రను విజయవంతం చేయండి



**బుచ్చి మే 14 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా సోమవారం బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు వద్ద నుండి నిర్వహిస్తున్న సంఘీబావ యాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పిలుపు నిచ్చారుతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రజాస్వామ్య కైన పనులను ప్రశ్నిస్తు నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తున్నారని, ఆయన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఆయన పాదయాత్రకు మద్దతుగా సోమవారం మద్యహ్నం 3.30 నిమిషాలనుండి దామరమడుగు వద్ద నుండి బుచ్చిరెడ్డిపాళెం వరకు సాగే సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దామరమడుగు వద్ద నుండి పాదయాత్రగా బయలు దేరి బుచ్చిరెడ్డిపాళెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి బహిరంగ ప్రసంగం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, .జిల్లా బిసి విభాగం నాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, కావలి వెంకటేశ్వర్లు ,తాళ్ల నరసింహస్వామి, దొడ్ల కోదండరామిరెడ్డి ,బండ్ల కొండయ్య, దశరద్, వల్లూరు శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు అక్తర్, షబ్బీర్, దుగి శెట్టి హరినాద్, జొన్నవాడ గ్రామ సర్పంచ్ పెంచలయ్య, ఇమ్మడి శెట్టి సుబ్బారావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజయేస్వామి సేవలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



బుచ్చి మే 14 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని ముంబాయి రహదారిలో శ్రీ వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారిని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి దర్శించుకున్నారు. టిడిపి నాయకులు ఆలయ అధ్యక్షులు ఇమ్మడి శెట్టి గోవిందయ్య, టిడిపి యువనాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, తెల్లకుల సుబ్బారావు, గాదంశెట్టి శ్రీనివాసులు, కారంశెట్టి ప్రసాద్, ఇనుగూరు సుబ్బారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, వింజం రామానాయుడు, బండ్ల కొండయ్య, దశరద్, వల్లూరు శ్రీనివాసులు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్వామి వారి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## వ్యాపార రంగంలో అబివృద్ది చెందుతున్న శ్రీకరం ఇన్‌ప్రాస్టక్చర్



బుచ్చి మే 14 ప్రభాతవార్త పెన్నా బ్యారేజి ప్రారంభం అయిన నాటి నుండి బుచిరెడ్డిపాళెం పురపాలక సంఘం శరవేగంగా అభివృద్ది చెందుతుందని పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, కోడూరు మదుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి పలువురు ప్రశంసించారు, శ్రీకరం ఇన్‌ప్రాస్టక్చర్ లేవుట్ బ్రోచర్ విడుదల చేసిన సందర్బంగా వారు మాట్లాడుతు ఈ లేవుట్ నిర్మాణమే కాకుండా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో నిర్మాణం చేయనున్న బైపాస్‌రోడ్డుతో బుచ్చిరెడ్డిపాళెం మరింత అభివృద్ది చెందుతుందని అన్నారు. శ్రీకరం ఇన్‌ప్రాస్టక్చర్ అదినేతలు శ్రీదర్‌నాయుడు, మల్లికార్జునరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు ప్రముఖులు పాల్గొన్నారు.